# దేవరహస్యం

రచన:
శ్రీ సాంబశివరావు

మధ్యాహ్నం పన్నెండు గంటలైంది. అది వేసవికాలమగుటచే అతి ప్రచండమైన సూర్య రశ్మికి తాళలేక కొమ్మ కొమ్మకూ ఎగిరి కలువరిస్తున్నవి పక్షులు. పచ్చని గడ్డికొరకు బీళ్ళన్నీ వెదకి వెదకి తుదకు ఆకలితో ఆకులులేని చెట్లు కొమ్మల నీడకు చేరి ఆయాసంతో అలమటిస్తున్నవి పశువులు. గాలి సొరగని పూరి గుడిసెలలోని పేదజీవులు పురుగుల్లా దొర్లుతున్నారు చెమటలు గ్రక్కుతూ...

'అందమైన బొమ్మలతో అలంకరింపబడ్డ విశాలమైన గదిలో, చల్లనిగాలి ప్రసరించు పంకా క్రింద మెత్తని కుషనులో కూర్చుని పుస్తకం వెనుక పుస్తకం తిరగవేస్తున్నాడు మోహన్. సుమారు అయిదు నిమిషాల్లో కనీసం పది పుస్తకాలైనా తిరగేసుంటాడు, ఒక్కటీ నచ్చలేదేమో అన్నీ తీసుకెళ్ళి టేబులుమీదపడేసి ఏదో ఆలోచిస్తూ అక్కడే నిలబడ్డాడు. విరక్తితో క్రింది పెదవిరిసి ఆ ప్రక్కనేయున్న శయ్యపై కూలబడ్డాడు. అది స్ప్రింగు మంచం కావటంచేత రెండుసార్లు ఎత్తి పడేసింది. అలవడ్డ మోహన్‌కు ఆశ్చర్యం కలుగలేదు. నిద్రపోవాలనుకుని కండ్లు మూసుకుని మదిలో నిద్రదేవతను స్మరించాడు. మహాఋషులు దైవదర్శనం కొరకు జపంచేసినట్లు చేశాడు అటూ ఇటూ పొర్లాడా రత్నకంబళిపై, కాని భర్తపై కోపించిన భార్యరీతి దూరంగా నిలబడి పరిహాసంగా నవ్వుతూ నేను రానుపో... అంటుందా నిద్రదేవత. యీ సారి కోపమొచ్చింది లేచి పెట్టె తెరచి అందులో యున్న విలువైన బట్టలు వేసుకుని, చేతికి బంగారు గొలుసుతో యున్న గడియారం... నాలుగు ప్రేళ్ళకూ ఉంగరాలూ, వంకెలు తిరిగిన తల వెంట్రుకలూ, యవ్వనముతో నిండిన తన అందాన్ని అద్దంలో చూసుకుని మురిసి పొయ్యాడు. కాళ్ళకు కొత్త పేషన్ చెప్పులు తొడుక్కొని చరచరా నడిసి బయటకొచ్చి రోడ్డెక్కాడు' మోహన్.

యెండవేడి సుఱ్ఱు మందేమో, ఏదో అడ్డువచ్చిన కార్లా నిలబడ్డాడు. ఎక్కడకీ ప్రయాణం? ఎందుకీ ఆలంకారం? తన పిచ్చి ఆలోచనకు లోలోన నవ్వుకున్నాడు. తిరిగి వెళ్ళడం సమంజసం కాదనుకున్నాడు. ముందుకేసిన కాలు తిరిగి వెనక్కు వేయడం పురుషలక్షణం అసలే కాదు! అయితే ఈ పారమంగల పురుషుడు యీ మండుటెండలో ఎక్కడికి కెళ్ళాలి? ఏదో అర్జంటు పనికి వెళ్ళేవాడిలా. సమయానికి వెళ్ళకపోతే ప్రమాదం వాటిలు నన్నట్లు వడిగా నడవ సాగాడా రోడ్డుమీద.

అరగంటకల్లా ఆ రోడ్డు ప్రక్కనే యున్న ఒక మడుగు, దగ్గరకు చేరుకున్నాడు. ఆ మడుగుప్రక్కనే వుంది ఒకతోట చుట్టూ కొబ్బరచెట్లూ, అక్కడక్కడా అరటిచెట్లూ, పూలచెట్లతో నిండి వుండుటచే ఎంత ఎండ సమయమైనా ఆ తోటలో మాత్రం సల్లగానే వుంటుంది.

ఆ తోటలో ప్రవేసించి నలుప్రకలా పరిశీలించాడు. నరసంచారమనేది కనుపించకండా, చూట్టానికి భీతికరంగా వుందా పార్కు. పురుగులుకూడా బైటకు రాలేని ఆ మండుటెండలో ఒక అరటిచెట్టు నీడను కూర్చుని, నూ... అంటూ చేతిరుమాలు తీసి ముఖాన్న కారే చెమట తుడుచుకున్నాడు మోహన్,

పాపం...! ఎందుకో తనకంత అవస్థ!!

'మోహన్ ఇరువదైదేండ్ల యువకుడు. ధనికవర్గంలో పుట్టి పెరిగాడు. స్కూలు ఫైనల్ వరకు చదివిన తరువాత, పాపలకు లోబడ్డంచే విద్యపై శ్రద్ధ దిగజారింది. చదువుకు స్వస్తి చెప్పాడు. పేదవాళ్లు కష్టపడి చదువుకుంటే ఏ ఉద్యోగమో చేసుకు బ్రతుకవచ్చని ఆశిస్తారు. ధనిక కుటుంబాల్లో చదువు లేకపోయినా సుఖభోగాలతో జీవితం గడచిపోతుందని తన నమ్మకం.

నిండు యవ్వనుడైన మోహన్ హృదయంలో ఏదో ఒక మమకారం పుట్టింది. యువతీ యువకులు ప్రేమించుకోవడం సహజమే! ప్రేయసీ ప్రియుల కలయిక కొరకు వారి హృదయాల్లో చెలరేగే మమకారం ... ఆ మమకారానికి ఆహుతియై ఆ ప్రేయసీ ప్రియులు పడే వేదన ఒక వినోదకరంగా వుంటుంది. అయితే... మన మోహన్ హృదయంలో ప్రేమింపబడే యువతి ఎవరో మోహనుకీ తెలీదు. ఆమె కూడా ఒక యువతే! చక్కని సౌందర్యవతి, మోహన్ మాత్రం ఆమె నిదివరకెన్నడూ చూసెరుగడు. అతని దృష్టిలోనే ఆమె నివాస మేర్పడుచుకుంది, కాని అతను మాత్రమామెను నిరూపించ లేకున్నాడు. ఆమె స్వరూపం కొరకు వెదకి వెదకి అతనొక పిచ్చివానిలా తయారవుతున్నాడు. అదే మోహన్ హృదయంలోని మమకారం. అదే మోహన్ హృదయావేదన ఈ లోకంలో ఆమెను కనుగొనుటయే అతని మనో నిశ్చయం ఆమెతో కలసి జీవించుటయే అతని జీవితాశ

యం. ఆమెనుగురించే ఆలోచిస్తూ కూర్చుండి పోయాడు మోహన్, పార్కులో.

'మడుగుప్రక్కన, ఒక పూల పొదచాటునుండి మధురగీతి వినిపించింది' మోహన్‌కు.

ఆశ్చర్యంతో అటువైపుకు తేరిచూశాడు. అక్కడ ఒక మల్లెపూలచెట్లుతప్ప మరే మనిషారకామూ కనుపించ లేదు. స్త్రీ స్వరం మాత్రం వినుపించింది.

'ఏమిటీ వింత! అచ్చటెవరూ లేరే!! ఎవరామె?

తనలో తానే యిలా అనుకొని ఆశ్చర్యంతో లేచి పాట వినబడే దిక్కుకు వెళ్ళి చూసేసరికి పూల పొద చాటున తళుక్కుమని మిరిమిట్లు గొలిపినట్లయింది. అక్కడే నిలబడి పోయాడు' మోహన్.

'అందాలను మరిపించు ఆమె అందం! చంద్ర బింబాన్నిబోలు మనోహరమైన ఆమె ముఖబింబంలో ఆనందం ఓలలాడు చుండ' దుఃఖాలను మరిపించు సిరినవ్వు ఆమె అధరాలపై చిలిపిచేష్టలు చేస్తుండు వంకెలు తిరిగిన ఆమె శిరోజములు చెంపలపై గిలిగింతలు పెట్టుచున్నవి.

'ఎవరీ యువతి! ఏమిటా అందం!' యీ నడిమధ్యాహ్నం వంటరిగా యిక్కడకు రావటానికి కారణం?... అడుగుల చప్పుడు కాకుండా మరి కొద్ది ముందుకు వెళ్ళి నిలబడ్డాడు' మోహన్.

'ఏ అందాన్ని తానుస్వప్నలోకంలో ప్రేమించి పూజించి ఆరాధిస్తున్నాడో'ఆ అందమే యీమెలో యిమిడి వుంది. మోహన్ హృదయంలో సంతోషం పొంగి పొరలింది. కనురెప్ప వాల్చకుండా ఆమె ముఖంలోకి చూస్తున్నాడు. మోహన్ని చూసి ఒక చిరునవ్వొలికించిందామె. ఆ నవ్వులో ఆనందం, ఆశ, అంగీకారం అన్నీ యిమిడి వున్నయ్.

'ఏదో మాట్లాడాలనుకున్నాడు కాని పెదాల కదలికనుకూడా అతని హృదయానందం స్వాధీనం చేసుకొనుటవల్ల మాట్లాడలేక ఆమె చేరువకు నడువసాగాడు' మోహన్.

ఆమె నెమ్మదిగా వెనుక్కి నడుస్తుంది.

'ఆమెను వెంటాడుచున్నాడు' మోహన్, మడుగు దరివరకూ వెళ్ళి పోయిందామె. మోహన్ హృదయం భయంతో వేగంగా కొట్టుకొంటుంది. వెనుక నీళ్ళున్నవని తెలీక పడిపోతుందేమో అని' ఆగమని చెబుదామనుకున్నాడు, అంతలోనే, మడుగులో పడిపోయిందామె.!

'మోహన్ భయంతో వణికిపోయాడు. శరీరమంతా చెమటలు పోసింది. ఏమంటే కానీయ్ ఆమెను రక్షించాలనే ఆలోచన తట్టింది వెంటనే మడుగులో దూకాడు.

'అది ఒక అందమైన పూలవనం. మోహన్ చేయి పట్టుకొని నడుస్తుందా యువతి. రంగు రంగుల పూవులు తియ్యని పరిమళాన్ని వెదజల్లుచుండ అంతలో ఎదురయ్యారు అందాలొలికించు ఆరుగురు కన్యలు. మధుర గానాలతో నాట్యమాడుతూ హృదయపూర్వకంగా ఆహ్వానించి, ఒక సౌందర్య భవనంలోకి తీసుకెళ్లారా యువతీ యువకులను.

'రత్నకంబళితో అలంకరించిన ఒక శయ్యపై కూర్చున్నారు యిరువురూ!' సిగ్గు నభినయిస్తూ వయ్యారంగా నడుస్తూ ఒకరి వెనుక ఒకరు వెళ్ళిపోయారు ఆ ఆరుగురు కన్యలు.

'ఆశ్చర్యంగా ఆమెముఖంలోకి చూసాడు మోహన్. ఆమెకూడా మోహన్ ముఖంలోకి చూస్తుంది.

'కొంతసేపటికి వారి ముఖబింబాలు ప్రతిబింబమై యవ్వన తరంగాలు వారి హృదయాలలో పొంగి పొరలుచుండ మోహావేశంతో కనురెప్పలు అర్ధనేత్రాలను కప్పి పుచ్చాయి.

'అనురాగమైన మోహన్ చేతుల్లో వాలిపోయిందా సుందరి. అలా ఎంతసేపున్నారో వాళ్లకే తెలీదు. సిగ్గుతో లేచి నడవసాగారు' ఏ లోకంలో నడుస్తున్నారో మోహన్‌కు తెలీదు: మల్లెపూల పొద దగ్గరకొచ్చి నిలబడింది. మోహన్ ఎంతో వింతగా నలుప్రక్కలూ చూస్తున్నాడు.

'ఏమిటాలా వింతగా చూస్తున్నావ్?' ఏమీ ఎరుగనిదానిలా ప్రశ్నించిందామె చిరునవ్వు కురిపిస్తూ.'

'ఏమీ జవాబు చెప్పకుండా తనలో తానే ప్రశ్నలు కురిపించు కుంటున్నాడు. ఏమిటీ వింత?' యింతకు ముందు యెక్కడున్నాను?' జరిగిందంతా కలా నిజమా? ఒక్క ప్రశ్నకూ జవాబు దొరకలేదు. నోరుతెరువంది జవాబు ఎట్లా దొరుకుతుందనుకుని' ఆమె ముఖంలోకి చూశాడు' మోహన్.

'యిక నేను వెళ్లనా?' అడిగిందామె, సిగ్గూ, చిరునవ్వుతోను.

'ఎక్కడికి...? నీ వివరపూ?' నీ పేరేమిటీ జరిగిందంతాను? ప్రశ్నించాడు సందేహాన్ని వెలిబుచ్చుతూ.

'నేనొక దేవకన్యను' నా పేరు మోహిని, యీ జరిగిందంతా దేవరహాశ్యం ఎప్పటికీ యీ రహాశ్యాన్ని యితరులకు తెలవనీయకూడదు. ఎవరికైనా చెప్పితివో నీ శిరసు పగిలి మరిణిస్తావు. అంటూనే మోహిని అదృశ్యమైంది.